క్లుప్తంగా

'ఎంటర్‌ప్రెన్యూర్, స్టార్టప్‌లదే కీలకపాత్ర'

డెంకాడ: ప్రస్తుతం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, స్టార్టప్‌ల పాత్ర కీలకంగా ఉందని ఐటీ అసోసియేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకుడు మాదాల ఎస్. దీపక్ అన్నారు. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఎకనామిక్ సక్సస్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ వినూత్న ఆలోచనలను అమలు చేసి ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారాలన్నారు. మార్కెటింగ్ వాటాలను పొందడం, కస్టమర్లను కనుగొనడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ రామారెడ్డి, ఇంకిబేటెడ్ సెల్ ఇన్‌చార్జ్ ఏపీ పరాంకుశం, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఓటర్ల జాబితా తయారీయే లక్ష్యం

నెల్లిమర్ల: నగర పంచాయతీకి సంబంధించి మెరుగైన ఓటర్ల జాబితా తయారీకి బీఎల్‌ఓలు సహకరించాలని తహసీల్దార్ డి. ధర్మరాజు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్‌స్టేషన్ పరిధిలోని ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించాలన్నారు. 80 ఏళ్ల వయస్సు పైబడిన ఓటర్లను సరి చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు

విజయనగరం అర్బన్: ఆంధ్రా యూనివర్సిటీలో ఇటీవల జరిగిన అంతర్ కళాశాలల గేమ్స్ బాక్సింగ్ పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించిన పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కంది గుణశేఖర్‌ను కళాశాల అధ్యాపక బృందం గురువారం అభినందించింది. ఈ కార్యక్రమంలో సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జనార్దన్‌నాయుడు, డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుభ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.జయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

భోగాపురం: అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ చింతా బంగార్రాజు అన్నారు. మండలంలోని చెరుకుపల్లి అంవతి ఇంజినీరింగ్ కళాశాలలో ఓటుహక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత ఉన్న విద్యార్థులు ఓటుహక్కు నమోదు చేసుకుని.. మీ భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. మురళి, డైరెక్టర్ ఎ. చంద్రశేఖర్, అధ్యాపకులు పట్నాయక్, షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు స్పందన

విజయనగరం: నగరంలోని బుచ్చన్నకోనేరు సమీపంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి స్పందన లభించింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

యంత్ర సామగ్రి నాణ్యత కీలకం

- ఎన్‌డీటీ ట్రైనర్ డీవీవీ నరేంద్రకుమార్

విజయనగరం అర్బన్: పరిశ్రమల నిర్మాణంలో యంత్ర సామాగ్రి నాణ్యత కీలకమని.. దీనిపై విద్యార్థి దశ నుంచే అవగాహన ఉండాలని ఎన్‌డీటీ ట్రైనర్ డీవీవీ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక సీతం ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో 'అప్లికేషన్స్ ఆఫ్ నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ మెథడ్స్' అనే అంశంపై గురువారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, పరిశ్రమకు అవసరమైన పరికరాల నాణ్యతను విద్యార్థులు తప్పకుండా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌వీఎస్ ఉపాధి కల్పన అధికారి చందన్, కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి, మెకానికల్ విభాగాధిపతి సీహెచ్ వెంకటలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం

- ఎంపీపీ మామిడి అప్పలనాయుడు

విజయనగరం రూరల్: ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని నారాయణపురంలో గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి అందించిన లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో జగనన్న నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి డి.తిరుపతినాయుడు, గ్రామ కార్యదర్శి రవి, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన..

- పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు
- ఆంధ్రప్రదేశ్‌కు జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వం అవసరం
- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ



విజయనగరం: జిల్లా కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ, అవినీతిరహిత పాలన కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఇటువంటి సుపరిపాలన కోసం రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలోని ఒకటో డివిజన్ పరిధి పూల్‌బాగ్ కాలనీ సచివాలయం ప్రాంతంలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో లబ్ధిదారులకు ఇంతవరకు వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన ఆర్థిక సహాయాన్ని వివరిస్తూ ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే వివరించే బుక్‌లెట్లను విడుదల చేశారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తాను చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, డిప్యూటీ మేయర్ లయాయాదవ్, ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, జోనల్ ఇన్‌చార్జ్ ముచ్చు శ్రీనివాసరావు, మాజీ వైస్ చైర్‌పర్సన్ లంక వరలక్ష్మి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

జగనన్న పాలన అవసరం

నెల్లిమర్ల: రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన ఎంతైనా అవసరమని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు అన్నారు. నెల్లిమర్లలో పార్టీ పతాకాన్ని ఎగురవేసి, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2, 3, 4 వార్డుల పరిధిలోని ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం అందజేసిన వివరాలతో కూడిన డిజిటల్ బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కాల సాంబశివరావు, బంగారు సరోజిని, గంటా సత్యానారాయణ, సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, మద్దిల వాసు, జానా ప్రసాద్, నౌపడ శ్రీనివాసరావు, చిక్కాల సంతోష్‌కుమార్, పైల భారతి, మొయిద శ్రీనివాసరావు, మైపాడ ప్రసాద్, మజ్జి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ద్వారపూడిలో..

విజయనగరం రూరల్: మండలంలోని ద్వారపూడిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మామిడి అప్పలనాయుడు మాట్లాడుతూ, జగనన్న నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అటువంటి వ్యక్తిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నడిపేన శ్రీనివాసరావు, కెల్ల శ్రీనివాసరావు, ప్రవీణ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మంచి చేశాం...మద్దతు పలకండి....

నెల్లిమర్ల రూరల్: గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందించి మంచి చేశామని.. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మద్దతు పలకాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు కోరారు. మండలంలోని సీతారామునిపేట సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంబళ్ల సుధారాణి, గదల సన్యాసినాయుడు, అంబళ్ల శ్రీరాములనాయుడు, చనమళ్ల వెంకటరమణ, రేగాన శ్రీనివాసరావు, పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠంనాయుడు, రాంబార్కి రామారావు, పరిసినాయుడు, శ్రీనివాసరావు, మిరప శాంతికుమారి పాల్గొన్నారు.



పూసపాటిరేగ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

జగన్‌ను ఆశీర్వదించాలి

భోగాపురం: సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. మండల కేంద్రంలోని సచివాలయం-1లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భోగాపురం సచివాలయం-1లో ఉన్న ప్రజలందరికీ పథకాల రూపంలో రూ.31.62 కోట్లు అందజేసినట్లు చెప్పారు. అనంతరం కొమ్మూరు అప్పడుదొర కాలేజీలో ఏర్పాటు చేసిన బసలో పాల్గొని మండలంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులు, సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కందుల రఘుబాబు, ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, పడాల భానుప్రకాష్, ఊడికల అప్పయ్యమ్మ, బైరెడ్డి ప్రభాకరరెడ్డి, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, కొమ్మూరు సుభోషణరావు, తహసీల్దార్ చింతా బంగార్రాజు, ఎంపీడీఓ అప్పలనాయుడు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

విప్లవాత్మక పాలన..

పూసపాటిరేగ : విప్లవాత్మకమైన పాలనతో నాలుగున్నర ఏళ్లుగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. పూసపాటిరేగ-1 సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న ఘనత జగనన్నకే దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి కల్యాణి, మహంతి సీతాలక్ష్మి, పి. అప్పలనాయుడు, ఎన్. సత్యనారాయణరాజు, మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్దనరావు, బర్రి చిన అప్పన్న, టొంపల సీతారాం, దాడిశెట్టి త్రినాథరావు, మొంగం నాగబాబు, ఎల్.రాజారావు, రౌతు సాయికుమార్, తాడిశెట్టి బాబు, దారపు అప్పలసూర్రెడ్డి, డి. గణేష్, వాసుపల్లి అప్పన్న, మహంతి లక్ష్మణరావు, ఆర్.శ్రీరామ్మూర్తి, డి.ఈశ్వరరావు, జనపాల అప్పారావు, ప్రత్యేక అధికారి శాంతికుమారి, ఎంపీడీఓ ఎం. రాధిక , తహసీల్దార్ ఇ. భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి సీఎం జగన్ అవసరం

డెంకాడ: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రానికి అవసరమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండల కేంద్రంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బంటుపల్లి వాసుదేవరావు, పిన్నింటి తమ్మునాయుడు, రొంగలి కనకసింహాచలం, పతివాడ గౌరి, కలిశెట్టి రామకృష్ణ, సువ్వాడ రమేష్, కోరాడ కనకరాజు, అట్టాడ శివ, కోరాడ కోటినాయుడు, బమ్మిడి వెంకటరమణ, పొంతపల్లి జగన్నాథం, సారిక గౌరి, ఎంపీడీఓ స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల: వైఎస్సార్‌సీపీ పతాకం వద్ద నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, అంధవరపు సూరిబాబు



విజయనగరం రూరల్: డిజిటల్ సైన్ బోర్డులు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నెల్లిమర్ల రూరల్: సీతారామునిపేటలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు



భోగాపురం: మండల కేంద్రంలో రాత్రి బసలో సమస్యలు, రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- నగరంలోని మూడు డివిజన్‌లలో రూ.58 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం



కామాక్షినగర్‌లో రోడ్డును ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, నగర మేయర్, స్థానిక కార్పొరేటర్లు

విజయనగరం: ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 46, 48, 49 డివిజన్‌లలో రూ.58 లక్షలతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకురావడంతో పాటు నూతన పనులను శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఇందులో భాగంగా రోడ్లు, సీసీ కాలువలు, కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా 49వ డివిజన్ కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు మాట్లాడుతూ, గత పాలకులు ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తుంటే... స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి నగర ప్రజల అవసరాలను తీర్చడంలో భాగంగా నిత్య అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రతి డివిజన్ పరిధిలో రూ.లక్షలాది నిధులతో రోడ్లు, కాలువలు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రజల ఆలోచనలకు తగిన విధంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిలను 2024 ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయనగరం కార్పొరేషన్ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, కార్పొరేటర్ బొద్దూరు గోవిందమ్మ, పార్టీ నాయకులు కనుగుల రాజా, బొద్దూరు లక్ష్మణరావు, తమ్ము, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

విజయనగరం ఫోర్ట్: కంటకాపల్లి, అలమండ రైల్వే స్టేషన్ పరిధిలో జరిగిన రైల్వే ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఈస్ట్‌కోస్టు రైల్వే మహిళా సంక్షేమ అసోసియేషన్ అధ్యక్షురాలు మంజుశ్రీ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గురువారం సాయంత్రం పరామర్శించారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సహాయం చేయాలన్నా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం వారికి పండ్లు, హెల్దీ డ్రింక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మధుస్మిత సాహు, అంకిత శర్మ, డాక్టర్ సౌజన్య పాల్గొన్నారు.

లక్ష్యంతో చదవాలి

విజయనగరం: ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని చక్కని ప్రణాళికతో చదువుకుంటే భవిష్యత్తు బంగారుమయమవుతుందని సెంచూరియన్ యూనివర్సిటీ డీన్ డాక్టర్ ఎం.మురళి అన్నారు. కనపాక చైతన్య యువజన సేవా సంఘం వ్యవస్థాపకుడు మజ్జి కాంతారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు భవిష్యత్ లక్ష్యసాధనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీన్ మాట్లాడుతూ మార్కులు కొలమానం కాదని, ప్రతిభ ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో చైతన్య యువజన సేవా సంఘం కార్యదర్శి గణపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిష్కరణ...

విజయనగరం: నగరంలోని 3వ డివిజన్ నుంచి స్వతంత్ర కార్పొరేటర్‌గా గెలుపొందిన వజ్రపు సత్యగౌరీ, ఆమె భర్త వజ్రపు శ్రీనివాసరావు అనంతర కాలంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అయితే వీరిద్దరూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తించిన వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు వారిని పార్టీ నుంచి బహిష్కరించారు. ఇకపై సత్యగౌరి, ఆమె భర్త శ్రీనివాసరావుకు పార్టీ కార్యకలాపాలతో ఎటువంటి సంబంధం లేదని వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు స్పష్టం చేశారు.

కళ్లద్దాల పంపిణీ

భోగాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలో జరిగిన కంటి వైద్య శిబిరాలలో దృష్టిలోపం ఉన్నట్లుగా గుర్తించిన వారికి పోలిపల్లి పీహెచ్‌సీ వద్ద జిల్లా ఆరోగ్యశాఖాధికారి భాస్కరరావు గురువారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించిన జగనన్న ఆరోగ్య శిబిరాలలో కంటి రోగులను గుర్తించి కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తున్నామన్నారు. జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి గౌరీశంకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శివప్రసాద్, తిరుపతిస్వామి, వెంటేష్, తాకేశ్వరరావు, మజ్జి గణపతిరావు, జయకుమారి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

మాతృత్వానికి దత్తత ఒక మార్గం

- కలెక్టర్ నాగలక్ష్మి



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, తదితరులు

విజయనగరం ఫోర్ట్: మాతృత్వానికి దత్తత ఒక మార్గమని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. అనాథ పిల్లలను దత్తత తీసుకోవడం ద్వారా మాతృత్వపు మమకారాన్ని, ప్రేమను పొందవచ్చని చెప్పారు. నవంబర్ నెలను దత్తత మాసోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడంతో దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్లను గురువారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పిల్లలను చట్టపరంగా దత్తత పొందే మార్గాలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అనధికార దత్తత చట్టరిత్యా నేరమని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారిత అధికారి బి. శాంతకుమారి, బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ హిమబిందు, ఇన్‌చార్జ్ డీసీపీయూ యాళ్ల నాగరాజు, పీఓఐసీ రామకోటి, వెన్నెల సంధ్య, చిట్టిబాబు, భవానీ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథి జగనన్న..

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



గడప గడపకు.. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

నెల్లిమర్ల: సంక్షేమ పథకాల సారథి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు కావడం లేదని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 2, 3 వార్డుల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్డుకొండ అప్పలనాయుడు స్థానిక నాయకులతో కలిసి కొండపేటలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నదీ, లేనిదీ ఆరాతీశారు. అర్హత ఉండి అందని పథకాలు అందని వారికి సైతం న్యాయం చేస్తామన్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలు అమలుచేస్తూనే.. మరోవైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన అందిస్తున్న ఆయనను ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ పి. బాలాజీప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు, పట్టణశాఖ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, జిల్లా కార్యదర్శి గంటా సతీష్, నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్, పైల భారతి, మొయిద శ్రీనివాసరావు, మైపాడ ప్రసాద్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జానా ప్రసాద్, రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

పల్లె చెంతకు పరిపాలన

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



గ్రామ సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: మండలంలోని నారాయణపురంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ కేంద్రాలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న కోలగట్లకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు మాట్లాడుతూ.. పరిపాలనను వికేంద్రీకరించి, సాంఘిక భద్రత కల్పిస్తూ, సంతృప్తి విధానంలో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మెరుగైన సేవలు అందించి సామాజిక న్యాయంతో పాటు మహిళా సాధికారత సాధించే దిశగా ముఖ్యమంత్రి కృషి చేయడం అభినందనీయమన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శోభార్గవి మాట్లాడుతూ, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఎంపీటీసీ సభ్యురాలు తులసి మాట్లాడుతూ, ఎన్నడూ లేనివిధంగా ప్రజారంజక పాలన సాగుతోందన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మండల పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కరువు మండలాలు ప్రకటించాలి

- పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు



ర్యాలీలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు రుద్రరాజు, సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి

విజయనగరం ఫోర్ట్: విజయనగరం జిల్లాలో కరువు మండలాలను తక్షణమే ప్రకటించాలని పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు కోరారు. జిల్లా కేంద్రంలో గురువారం చేపట్టిన రైతుగర్జన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అన్ని జిల్లా కేంద్రాల్లో రైతుగర్జన కార్యక్రమం చేపడతామన్నారు. జిల్లాలో కరువు ఉన్నప్పటికీ కరువు మండలాలు ప్రకటించకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. సీడబ్లూసీ మెంబర్ ఎన్ .రఘువీరారెడ్డి మాట్లాడుతూ, కరువు ప్రాంత రైతులకు వ్యవసాయ రుణాలను మాఫీచేసి అన్నదాతలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ రాకేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రమేష్‌కుమార్, నగర అధ్యక్షుడు సుంకరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ ఆర్టీసీ డీఎం'

విజయనగరం అర్బన్: ప్రయాణికుల సూచనలు, వినతుల కోసం శుక్రవారం 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్టీసీ డీపో మేనేజర్ జె.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఆరు వరకు ఈ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. సమస్యలు తెలియజేయడానికి 99592 25620 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఇంటివద్దకే వస్తు రవాణా

విజయనగరం అర్బన్: ఆర్టీసీ కార్గో బస్సుల ద్వారా వస్తువులను ఇంటివద్దకే భద్రంగా చేర్చుతామని జిల్లా ప్రజా రవాణాధికారి సీహెచ్ అప్పలనారాయణ అన్నారు. ఆర్టీసీ కార్గోసేవల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న 'డోర్ డెలివరీ' మాసోత్సవాల ప్రచార ర్యాలీ పట్టణ వీధుల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డోర్ డెలివరీ వ్యవస్థను రాష్ట్రంలో ఎంపిక చేసిన 84 కేంద్రాలలో చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో విజయనగర రీజియన్ మెకానికల్ ఇన్‌చార్జ్ కొటాన శ్రీనివాసరావు, డిపో మేనేజర్ జె.శ్రీనివాసరవు, అసిస్టెంట్ మేనేజర్ బి.ఆదినారాయణ, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

కోరుకొండపాలెంలో సేవా కార్యక్రమాలు

విజయనగరం రూరల్: మండలంలోని కోరుకొండపాలెంలో విజయనగరం ఎంఆర్ కళాశాల (అటానమస్) ఆధ్వర్యంలో డాక్టర్ పీవీజీ రాజు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించగా 40 పశువులకు వైద్యం అందించడంతో పాటు రూ. 3 వేల విలువైన మందులు అందించారు. అలాగే నేత్ర శిబిరంలో 84 మందిని పరీక్షించి 18 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోని కృష్ణ, వైద్యులు భవాని, సురేష్, పద్మిని, ఎంఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సాంబశివరావు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు జి.చంద్రశేఖర్, డాక్టర్ పీఎస్‌టీ శర్మ, సీహెచ్ చిన్నంనాయుడు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.